క్లుప్తంగా

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న దృశ్యం

మందస: హరిపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ జగన్నాథపురం పురుషోత్తం మంగళవారం భూమి పూజ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు ఆనల అప్పన్న, సచివాలయం కన్వీనర్ కనగల ఈశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపురెడ్డి రాము, గొలుసు చంద్రశేఖర్, బల్ల తిరుపతిరావు, సింగుపురం మార్కండేయులు, పి.జగ్గారావు, తిరుమరెడ్డి కృష్ణారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ బమ్మిడి బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అక్షరమాల



హిందీ అ..ఆ.. ఆకృతిలో కూర్చున్న విద్యార్థులు

టెక్కలి: ఈ నెల 14వ తేదీన హిందీ దివస్‌ను పురస్కరించుకుని పాతనౌపడ దరి రాళ్లపేట ఎంపీ యూపీ పాఠశాల విద్యార్థులు మంగళవారం హిందీ అ..ఆ అక్షర ఆకృతిలో కూర్చొని ఆకట్టుకున్నారు. హిందీ ఉపాధ్యాయురాలు కె.చంద్రిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. హిందీ దివస్ రోజున విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని ఉపాధ్యాయురాలు తెలిపారు.

ఉపాధి పనులు తనిఖీ



పనులను పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది

కవిటి: రాజపురం పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆ శాఖకు చెందిన సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్ సతీష్‌బాబు, గోవిందులు మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం కవిటిలోని ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో క్షేత్ర, సాంకేతిక సహాయకులతో సమావేశమయ్యారు. పనుల నాణ్యతకు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఏపీవో కడియా భాస్కరరావు, సాంకేతిక సహాయకులు బల్లెడ శ్యాంసుందరరావు, నీలాంబర్, మోహనరావు, దివ్య ఉన్నారు.

విశ్రాంతి భవనం నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న శ్రీనివాసరావు

వజ్రపుకొత్తూరు: పూండిలో ప్రయాణికుల విశ్రాంతి భవనం నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో భవనాన్ని నిర్మించనున్నట్టు చెప్పారు. భవన నిర్మాణం అనంతరం పైభాగంలో ప్రజా పోలీస్ స్టేషన్ నిర్మించనున్నట్టు వెల్లడించారు. రాత్రి వేళ పెట్రోలింగ్ చేసే పోలీసులకు, ఈ ప్రాంత ప్రజల రక్షణ కోసం ఈ భవనం నిర్మిస్తామని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాలిన చిరంజీవి, కణితి వెంకటభగవాన్, నెమలపురి గణేష్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన



అభినందనలు అందుకుంటున్న విద్యార్థులు

పలాస: మండలస్థాయి స్కూల్‌గేమ్స్‌లో బొడ్డపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభకనబర్చారు. వీరిని ఉపాధ్యాయ సిబ్బంది మంగళవారం అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వీర్రాజు, పీడీ సి.హెచ్. రామ్‌జీ ఉన్నారు.

ఆదిత్యునికి పూజలు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రభాకర రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు.ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. ఇప్పిలి రంజిత్ శర్మ ఆధ్వర్యంలో గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలకమండలి సభ్యులు మండవిల్లి రవి, జోగి మల్లిమ్మ, మైలపల్లి లక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేత బలగ ప్రకాష్ తదితరులు ఆలయ విశిష్టతను వివరించి ఆదిత్యుని జ్ఞాపిక అందజేశారు.

కల నెరవేరింది..



అభివృద్ధి చెందిన అంతరకుడ్డ రోడ్డు



పూర్తి కావస్తున్న వజ్రపుకొత్తూరు-అక్కుపల్లి డబుల్ రోడ్డు



నువ్వలరేవు-టెక్కలిపట్నం డబుల్ రోడ్డు పనులు జరుగుతున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు. అలాంటి పల్లెల రహదారులు అనేక ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పరిస్థితులు మారిపోయాయి. అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగానే రహదారులను కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తుండడంతో ఏళ్లనాటి కలకు మోక్షం లభించిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ. 50 కోట్లతో వజ్రపుకొత్తూరు నుంచి అక్కుపల్లి మీదగా కాశీబుగ్గ రోడ్డు, నువ్వలరేవు నుంచి బెండి మీదగా టెక్కలిపట్నం వరకు డబుల్ రోడ్, పలాస-కాశీబుగ్గ రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే మందస రోడ్డు విస్తరణ, పెసరపాడు-చినబడాం, అంతరకుండ- చినబడాం, గరుడఖండి-మహాదేవపురం రోడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. దీంతో పాటు బ్రిటీష్ కాలం నాటి రోడ్లు సైతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి చెందుతుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పిల్లల ఆరోగ్యంపై దృష్టిసారించాలి

- ఎంపీడీవో రమేష్‌నాయుడు



అంగన్‌వాడీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న రమేష్‌నాయుడు

కాశీబుగ్గ: అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉండే చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని ముందస్తుగా గుర్తించాలని పలాస ఎంపీడీవో రమేష్‌నాయుడు అన్నారు. కాశీబుగ్గ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలాస, వజ్రపుకొత్తూరు, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలతో మంగళవారం నిర్వహించిన పోషణ మాసోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పోషకాహారం, నిరక్షరాస్యతలేని స్వాతంత్ర్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే అందరి లక్ష్యమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ చిన్నారులకు సక్రమంగా చేరితే వారిలో ఆరోగ్యవృద్ధి పెరుగుతోందన్నారు. ఎక్కడైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఆయా కేంద్రాలపై నిఘా పెడతామన్నారు. వయసుకు తగిన లావు, ఎత్తు, బరువు పిల్లలు ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో జరుగుతున్నటువంటి అన్ని వివరాలు సచివాలయానికి తెలియజేసి నమోదు చేయించాలని కోరారు. ఈనెల 30 నుంచి మండల పరిధిలో ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాశీబుగ్గ ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డి.శార్వాణి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలని, సంపూర్ణ పోషణ యాప్‌లో వర్క్ అప్‌లోడ్ చేయాలని సూచించారు. యూనిఫాం అందరూ ధరించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఉర్జాన లత, పి.గంగమ్మ, ఎస్.సరస్వతి, డి.ధనలక్ష్మి, గ్రేడ్-1 సూపర్‌వైజర్ పి.జయమ్మ, సహాయక సూపర్‌వైజర్లు దున్న సునీత, ఉర్జాన దానమ్మ, అరుణకుమారి ఉన్నారు.

నేడు మెట్టూరులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

వజ్రపుకొత్తూరు రూరల్: మెట్టూరు పంచాయతీలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్య నాయుడు మంగళవారం తెలిపారు. మంత్రి సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతోందన్నారు.

నేడు జగనన్నకు చెబుదాం

టెక్కలి: టెక్కలి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ హెచ్.వి.రమణమూర్తి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ పర్యవేక్షణలో ఉదయం పది గంటల నుంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని.. ప్రజలు తమకు ఉన్న సమస్యలపై వినతులు అందజేయవచ్చునన్నారు.

పలాపురంలో పశువైద్య శిబిరం



పశువుకు టీకా వేస్తున్న దృశ్యం

సోంపేట: పశువులకు సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని బారువ పశువైద్యాధికారి చైతన్య అన్నారు. పలాపురం గ్రామంలో పశువైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు వేశారు. సర్పంచ్ తడక జోగారావు, సిబ్బంది సంతోష్ కుమార్, సునీత ఉన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాల అందజేత



నియామకపత్రాలను అందజేస్తున్న దేవదాస్‌రెడ్డి

కంచిలి: గ్రామవలంటీర్లుగా విధులు నిర్వర్తించే వారు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్నటువంటి వలంటీర్ల పోస్టులకు ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేశారు. వారికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నియామక పత్రాలను అందజేశారు. జలంత్రకోటలో- 3, తలతంపరలో-2, ఎక్కల, కంచిలి, బూరగాం సచివాలయాల పరిధిలో ఒక్కో పోస్టును భర్తీచేశారు. ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా..



వాలీబాల్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

- నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



యోగాసనాలు వేస్తున్న చిన్నారులు

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం నియోజకవర్గస్థాయి పాఠశాలల క్రీడా ఎంపిక పోటీలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. దీనికి స్థానిక సురంగి రాజా క్రీడా మైదానం వేదికైంది. ప్రభుత్వోన్నత పాఠశాల హెచ్ఎం ఎస్.విశ్వనాథం అధ్యక్షతన నిర్వహించిన ఎంపిక పోటీల్లో ఇచ్ఛాపురం, సోంపేట, కవిటి, కంచిలి మండలాలకు చెందిన 320 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-14, అండర్-17 విభాగంలో బాలబాలికలకు వాలీబాల్, టెన్నికాయిట్, యోగా క్రీడాంశాల్లో క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ నిర్వహించగా 87 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని నియోజవర్గ క్రీడా సమన్వయకర్త కె.పద్మనాభంరెడ్డి తెలిపారు. ఎంపిక ప్రక్రియను మండల విద్యాశాఖాధికారి కె.అప్పారావు పర్యవేక్షించారు. నాలుగు మండలాల క్రీడా నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అటవీ హక్కుల చట్టం అమలు చేయాలి



మాట్లాడుతున్న న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకుడు చిట్టిపాటి వేంకటేశ్వర్లు

పలాస: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సి.పి.ఐ. ఎం.ఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టిపాటి వేంకటేశ్వర్లు కోరారు. కాశీబుగ్గలోని ఓ కల్యాణ మండపంలో కుమారన్న 25వ వర్ధంతి సందర్భంగా వర్తమాన రాజకీయాలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో చిట్టిపాటి మాట్లాడుతూ రూ.2700 కోట్లు ఖర్చుపెట్టి జి-20 సమావేశాలు నిర్వహించారని, మూడో ప్రపంచ దేశాల అభివృద్ధి కోసం ఎటువంటి తీర్మానాలు చేయలేదని దుయ్యబట్టారు.కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు భీమారావు, వంకల పాపయ్య, కూర్మారావు, ఐ.ఎఫ్.టి.యు.నాయకుడు జుత్తు వీరాస్వామి, అరుణోదయ నాయకులు భీమశంకర్, రామారావు, సోమేశ్వరరావు, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు బదకల ఈశ్వరమ్మ, పి.డి.ఎస్.యు.నాయకుడు ఎం.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కౌన్సిలర్‌కి మత్స్యకార పింఛన్



నారాయణ బెహరాకి పింఛన్ అందజేస్తున్న సచివాలయ సిబ్బంది

ఇచ్ఛాపురం: టీడీపీకి చెందిన ఓ కౌన్సిలర్‌కు మత్స్యకార పింఛన్ మంజూరైంది. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పడానికి దీన్ని ఉదాహరణగా చెప్పవచ్చు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధి ఐదో వార్డు కౌన్సిలర్‌గా కండ్ర వీధికి చెందిన ఐన నారాయణ బెహరా వ్యవహరిస్తున్నారు. ఈయనకు మత్స్యకార పింఛన్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. పింఛన్ మొత్తాన్ని ఆయనకు మంగళవారం అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు కిరణ్‌బెహరా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆదర్శంగా మార్కండేయ కోనేరు



వివరాలు నమోదు చేస్తున్న డాక్టర్ లీల

ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరులో అమృత్ సరోవర్ పథకంలో భాగంగా అభివృద్ధి చేస్తున్న మార్కండేయ కోనేరును ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ సలహా మండలి సభ్యురాలు డాక్టర్ లీల అన్నారు. మార్కండేయ కోనేరును ఆమె మంగళవారం పరిశీలించారు. నిర్వహించిన పనులు, చేపట్టాల్సిన పనులపై అధికారులతో చర్చించారు. చెరువు అభివృద్ధికి రూ. 10 లక్షలు మంజూరు కాగా ఇందులో రూ. 9.50 లక్షలు ఖర్చు చేసినట్టు అధికారులు వెల్లడించారు. చెరువు గట్టుపై సిమ్మెంటు రోడ్డు, చెరువులో మెట్లు, చెరువు చుట్టు మెట్ల నిర్మాణం, ప్లానిటేషన్, పిల్లలు ఆడుకనేలా ఆటవస్తువుల ఏర్పాటుపై సమీక్షించారు. చెరువును ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలంటే మరో రూ. 40 లక్షలు అవసరమని గుర్తించారు. ఈ మేరకు నిధులు మంజూరుకు సిఫార్సు చేయనున్నట్లు సలహా మండలి సభ్యురాలు లీల చెప్పారు. ఉపాధి హామీ పథకం ఏపీవో శోభాదేవి, సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు మాడుగుల జగదీష్ పాల్గొన్నారు.

నవరత్నాలతో నవశకం

- వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- యలమంచిలిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



యలమంచిలిలో బ్రోచర్లను అందజేస్తున్న దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాలు అమలుతో నవశకానికి నాంది పలికారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. యలమంచిలి, నూకపేట గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలియజేశారు. అలాగే నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పడంతో ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. సమిష్టిగా గ్రామాభివృద్ధికి కృషిచేస్తున్న సర్పంచ్ కవిటి అమ్ములమ్మ, ఎంపీటీసీ సభ్యుడు హనుమంతు గోవిందరావులను అభినందించారు. సంక్షేమ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వాణి తండ్రి, మాజీ ఎంపీపీ ఎస్.రాఘవరావు, కుమార్తె హైందవి కూడా కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పథకాల గురించి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు బాడాన మురళి, జిల్లా రైతు సమాఖ్య సభ్యుడు కవిటి రామరాజు, సర్పంచులు నూక సత్యరాజు, గురువిల్లి కేశవరావు, గురువిల్లి గోవిందరావు, ఎస్.జనార్దన, ఎస్.కృష్ణమూర్తి, గూట్ల లక్ష్మణరావు, ఆర్.శివారెడ్డి. జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాసరావు, దుప్పల శ్రీను, ఎ.సురేష్, నూక అప్పన్న పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు అందజేత



మందస: పింఛన్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

మందస: చీపి గ్రామ పంచాయతీ పరిధిలోని పలువురు గిరిజనులకు కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి. వీటిని సర్పంచ్ సవర లక్ష్మీప్రియ, ఎంపీటీసీ సభ్యురాలు సవర కాంతమ్మ లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. అర్హులైన వారికి కొత్తగా ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సవర చిరంజీవి, కూర్మారావు, పంచాయతీ ఇన్‌చార్జి సవర కామేశు, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

నేడు కొత్త పింఛన్ల పంపిణీ

కంచిలి: మండలానికి మంజూరైన కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కంచిలిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు ఆవరణలో బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు పింఛన్ల పంపిణీ ప్రారంభమవుతుందన్నారు.

నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు

- జిల్లా అగ్నిమాపక అధికారి మోహనరావు



సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మోహనరావు

సోంపేట: సోంపేట అగ్నిమాపక కేంద్రానికి నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశామని జిల్లా విపత్తుల స్పందన, అగ్నిమాపక అధికారి జె.మోహనరావు చెప్పారు. సోంపేట అగ్నిమాపక కేంద్రంలో మంగళవారం వార్షిక తనిఖీలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో సిబ్బంది ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. విధులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సోంపేట అగ్నిమాపక కేంద్రం అధికారి ఎస్.మోహనరావు ఉన్నారు.

30న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

కాశీబుగ్గ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్టు పలాస-కాశీబుగ్గ మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు తెలిపారు. మున్సిపాలిటీ నాలుగో వార్డు పరిధి అంబుసోలి గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. వైద్య శిబిరంలో 120 మందికి ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వాయిలాపల్లి లక్ష్మణస్వామి, తెప్ప పాపారావు, బోనెల రవి, ఉదయపురం జంగమేశ్వరరావు, పెయ్యిల గోవిందరావు, తోంబూరు సధానందకుమార్, జె.ఈశ్వరరావు ఉన్నారు.

పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం



ప్రతిజ్ఞ చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

సంతబొమ్మాళి: పీఆర్‌టీయూ మండల నూతన కార్యవర్గం ఎన్నికైంది. బోరుభద్ర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎన్నిక ప్రక్రియ జరిగింది. గౌరవ అధ్యక్షుడుగా కె.తవిటిరెడ్డి, అధ్యక్షుడుగా అంబటి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శిగా ఎ.షణ్ముఖరావు, ఉపాధ్యక్షుడుగా అనుపోజు లక్ష్మీపతి, మహిళ ఉపాధ్యక్షురాలుగా ఎల్.శకుంతుల, మహిళ కార్యదర్శిగా పి.కృష్ణకుమారి, జిల్లా కౌన్సిలర్లుగా ఆర్.ఎ.నాయుడు, ఎస్.జగన్నాథ్‌రాజు, పి.చిన్నారావు, జె.జనార్దనరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పీఆర్‌టీయూ రాష్ట్ర కౌన్సిలర్ మీసాల ప్రఫుల్‌కుమార్ పర్యవేక్షణలో ఎన్నిక జరిగింది. అనంతరం నూతన కార్యవర్గం ప్రతిజ్ఞ చేసింది.

క్రికెట్ టోర్నీ విజేతగా పాలకొండ



ఫైనల్స్‌లో గెలుపొందిన ఆనందంలో పాలకొండ పీఆర్ బృందం

శ్రీకాకుళం న్యూకాలనీ: పంచాయతీరాజ్ ఇంజినీర్స్, ఉద్యోగుల క్రికెట్ టోర్నీ ముగిసింది. ఈ నెల 15న ఇంజనీర్స్ డేను పురస్కరించుకుని పంచాయతీరాజ్ ఇంజనీర్లు, ఉద్యోగులలో నూతనోత్సాహాన్ని నింపేందుకు ఈ పోటీలు నిర్వహించారు. చిలకపాలెంలోని శ్రీ శివానీ ఇంజనీరింగ్ కాలేజ్ మైదానం వేదికగా తొలుత బ్యాటింగ్ చేసిన పలాస నిర్ణీత 16 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 102 పరుగులు చేసింది. అనంతరంబ్యాటింగ్ ప్రారంభించిన పాలకొండ 11.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఫైనల్ మ్యాచ్‌కు పంచాయతీరాజ్ ఎస్ఈ వీఎస్ఎన్ మూర్తి, ఈఈ గిరిధర్, డీఈఈ రామకృష్ణ తదితరులు హాజరై ఉద్యోగులను ప్రోత్సహించారు. ఈ నెల 15న ఇంజనీర్స్ డే సందర్భంగా ఉన్నతాధికారుల చేతులమీదుగా బహుమతులు అందజేయనున్నట్టు ఎస్ఈ చెప్పారు.